# 202

(I)

Total No. of Questions : 16

Total No. of Printed Pages : 4

Reg. No. | | | | | | | | | | |

# Part – II
# TELUGU
# Paper – II
# (Second Language)

Time : 3 Hours

Max. Marks : 100

గమనిక : ప్రశ్న పత్రము ప్రకారము సమాధానాలను వరుస క్రమంలో రాయాలి.

**I. ఈ క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థ, తాత్పర్యాలను రాయండి. (1×8=8)**

1) నుతజల పూరితంబులగు నూతులు నూఱిటికంటె సూనృత
వ్రత ! యొక బావి మేలు ; మఱి బావులు నూఱిటికంటె నొక్క ప
త్క్రతువది మేలు, తత్క్రతు శతంబున కంటె సుతుండు మేలు, త
త్సుత శతకంబు కంటె నొక సూనృత వాక్యము మేలు సూడగన్

2) తమ్ముని గూడి పుణ్య గుణధాముడు, రాముడు వచ్చి మాల్యవం
తమ్మున సైన్య సంఘము ముదంబునc గొల్వగ నుండి భూమి పై
మిమ్ముల జూచి రండనుచు మేటి కపీంద్రులc బుచ్చి, యందుమొ
త్తమ్ముగ మమ్ము నొందఱను దక్షిణ భాగము చూడ బంపుచున్

**II. క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం రాయండి. (1×6=6)**

1) రాజు కన్యకను చెరపట్టడానికి ఎలా ప్రయత్నించాడు ?

2) మనిషిలో ఏ విధంగా చైతన్యం వస్తుందని అద్దేపల్లి చెప్పారు ?

**III. క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం రాయండి. (1×6=6)**

1) అర్థ సంకోచ, వ్యాకోచాల గురించి రాయండి.

2) రావూరి భరద్వాజ బాల్యాన్ని గురించి తెల్పండి.

**IV. క్రింది ప్రశ్నలలో రెండింటికి 15 పంక్తులలో సమాధానం రాయండి. (2×5=10)**

1) 'తెరచిన కళ్ళు' నాటికలో డాక్టరు పాత్ర స్వభావాన్ని తెలియచేయండి.

2) 'ఆశ ఖరీదు అణా' నాటిక సారాంశాన్ని రాయండి.

3) 'తెరచిన కళ్ళు' నాటికలో డాక్టరు కళ్ళను సత్యం తెరపించిన విధానం వివరించండి.

4) 'ఆశ ఖరీదు అణా' లో తాత పాత్ర స్వభావం వివరించండి.

V. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. (2×3=6)

1) విన్నవింపుము సత్య సంపన్న ! నీవు.

2) చెలికత్తెల్ వెంట నడచిరి.

3) నా ముందు నిలబడ్డాడు కొత్త మానవుడు.

4) దుర్మతి కి హమ్ముం బరముఁ గలదె.

VI. క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. (2×3=6)

1) పురుషుని కార్యాలను ఎల్లప్పుడు చూసేవి ఏవి ?

2) మనుషుల అనుబంధాలు ఎందుకు నాశనమౌతున్నాయి ?

3) కన్యక ప్రజలకిచ్చిన సందేశమేమిటి ?

4) సీతాదేవి హనుమంతుని ఏమని దీవించింది ?

VII. క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. (2×3=6)

1) ఖడ్గ తిక్కనకు సంబంధించిన చాటు వృత్తాంతాన్ని తెల్పండి.

2) పాకుడు రాళ్ళు నవల గురించి రాయండి.

3) చిలకమర్తి తెలిపిన ఆనాటి పన్నులను పేర్కొనండి.

4) అర్థవిపరిణామంలో సంకేతార్థం గురించి రాయండి.

VIII. క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్క వాక్యంలో సమాధానం రాయండి. (6×1=6)

1) గురజాడ రచించిన ప్రసిద్ధ నాటకం పేరేమిటి ?

2) మొల్ల తన రామాయణాన్ని ఎవరికి అంకితమిచ్చింది ?

3) శకుంతలను పెంచిన తండ్రి ఎవరు ?

4) బియ్యంలో రాళ్ళలా కనిపించిన వేవి ?

5) నన్నయ ఎవరి ఆస్థాన కవి ?

6) హనుమంతుని తల్లి పేరేమిటి ?

IX. క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్క వాక్యంలో సమాధానం రాయండి. (6×1=6)

1) చాటువులను తెలుగులోకి తెచ్చిన వారెవరు ?

2) మాఘ కవి రచించిన గ్రంథం పేరేమిటి ?

3) శ్రీనాథుడు ఏ విజయనగర రాజును దర్శించాడు ?

4) పాకుడు రాళ్ళు నవలకు వచ్చిన అత్యున్నత పురస్కారమేది ?

5) 'మాకొద్దీ తెల్ల దొరతనం' గీతం ఎవరు రాశారు ?

6) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌ను ఎప్పుడు స్థాపించారు ?

X. క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్క వాక్యంలో సమాధానాలు రాయండి. (5×1=5)

1) తెలుగులో భాషా భాగాలు ఎన్ని రకాలు ?

2) అవ్యయం అంటే ఏమిటి ?

3) గులాబి అందమైన పువ్వు – దీనిలో విశేషణమేది ?

4) క్రియ అనగా ఏమి ?

5) సర్వనామం అంటే ఏమిటి ?

XI. క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్క వాక్యంలో సమాధానాలు రాయండి. (5×1=5)

1) సామాన్య వాక్యానికి ఉదాహరణ యివ్వండి.

2) వాక్యం అంటే ఏమిటి ?

3) క్రియారహిత వాక్యానికి ఉదాహరణ రాయండి.

4) వాక్యాలు స్థూలంగా ఎన్ని రకాలు ?

5) అరుణ్ ఇంటికి వెళ్ళి వంటచేశాడు – ఇది ఏ రకమైన వాక్యం ?

XII. క్రింది వానిలో ఒక దానికి లక్షణాలు తెలిపి, ఉదాహరణతో సమన్వయించండి. (1×6=6)

1) చంపక మాల.

2) కందం.

3) మత్తేభం.

XIII. క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్క వాక్యంలో సమాధానాలు రాయండి. (6×1=6)

1) ఉత్పలమాలలోని గణాలేవి ?

2) ఇంద్ర గణాలేవి ?

3) ఉపజాతుల్లో ఏ నియమం ఉండదు ?

4) ఛందస్సు అంటే ఏమిటి ?

5) ప్రాస అంటే ఏమిటి ?

6) సీస పద్యానికి అనుబంధంగా ఏ పద్యం రాస్తారు ?

XIV. క్రింది వానిలో ఒక దానికి లక్షణాలు తెలిపి, ఉదాహరణతో సమన్వయించండి. (1×6=6)

1) ఛేకానుప్రాస.

2) అతిశయోక్తి.

3) రూపకం.

**XV.** క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్కొక్క వాక్యంలో సమాధానం రాయండి. **(6×1=6)**

1) ఉపమానం అంటే ఏమిటి ?
2) అలంకారాలు ఎన్ని రకాలు ? అవి ఏవి ?
3) ఊహ ప్రధానంగా కల అలంకారమేది ?
4) శబ్దాలంకారం అనగానేమి ?
5) వలె, పోలె, అట్లు, లాగ – ఈ పదాలను ఏమంటారు ?
6) విష్ణు రోచిష్ణు జిష్ణు సహిష్ణు కృష్ణు – లోని అలంకారమేది ?

**XVI.** క్రింది గద్యాన్ని ⅓ వ వంతు సంక్షిప్తీకరించండి. **(1×6=6)**

భారత జాతికి జీవగఱ్ఱలైన రామాయణ, మహాభారతాలలో ఆంధ్రుల ప్రసక్తి ఉంది. మెగస్తనీసు, మార్కోపోలో, పేయస్ వంటి అనేకమంది విదేశీ యాత్రికులు తెలుగు వారి గొప్పదనాన్ని ప్రశంసించారు. ఆంధ్ర దేశాన్ని పాలించిన తొలి తెలుగు రాజులు శాతవాహనులు. వీరి తరువాత ఇక్ష్వాకులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగర రాజులు, కుతుబ్ షాహీలు, నిజాం పాలకులు వరుసగా తెలుగు దేశాన్ని పాలించారు. రుద్రమదేవి, శ్రీకృష్ణదేవరాయలు వంటి గొప్ప పాలకులు ; నన్నయ, తిక్కన, ఎఱ్ఱన, శ్రీనాథుడు, పోతన, పెద్దన వేమన లాంటి కవులు ఆంధ్ర దేశానికి కీర్తిప్రతిష్ఠలు తెచ్చి పెట్టారు. అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు వంటి మహనీయ సంగీతజ్ఞులు తెలుగువారి సొత్తు . గోదావరి, కృష్ణా వంటి గొప్ప జీవ నదులతో, సారవంతమైన భూములతో పునీతమైన తెలుగు నేలలో జన్మించడం మన అదృష్టం.